## రోడ్డు భద్రతపై అవగాహన లేకే ప్రమాదాలు



కూకట్‌పల్లి మెట్రోస్టేషన్‌లో ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్యతో ట్రాఫిక్ పోలీసులు

**కూకట్‌పల్లి, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** ప్రజలకు రోడ్డు భద్రతపై సరైన అవగాహన లేకపోవడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య అన్నారు. కూకట్‌పల్లి మెట్రో క్యాష్ అండ్ క్యారీ విభాగం సమీపంలో ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. బైక్‌ర్యాలీ ప్రారంభించి వారు మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జంప్ చేయరాదనీ, రాంగ్‌రూట్ వెళ్లడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, అతి వేగం డ్రైవింగ్ చేయడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, మరికొందరూ గాయాలపాలయ్యారని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో ఇంకా అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### నెక్సస్ మాల్ చౌరస్తాలో...


నెక్సస్ మాల్ చౌరస్తాలో రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శ్రీనుబాబు తదితరులు

**కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి ఆర్టీఏ ఎంవీఐ శ్రీనుబాబు ఆధ్వర్యంలో నెక్సస్ మాల్ చౌరస్తాలో రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా గురువారం రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే డ్రైవర్లు వేగం, సీటు బెల్ట్, సిగ్నల్స్ తప్పనిసరి పాటించాలన్నారు. పాదచారులు రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు లేకుండా వాహనాలను నిలపడం, రోడ్డు పక్కన ఆపేటప్పుడు సిగ్నల్ ఇవ్వడం పాటించాలన్నారు.

### కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో..


డ్రైవర్‌ను సత్కరిస్తున్న ఏసీపీ వెంకటయ్య, సీఐ ముత్తుయాదవ్ డీఎం హరి

**ఫతేనగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో ముగిసిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఏసీపీ వెంకటయ్య పాల్గొని ప్రసంగించారు. రోడ్డుపై భద్రతా ప్రమాణాలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చని ఆయన సూచించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రమాద రహితంగా డ్రైవింగ్ చేసిన ముగ్గురు సీనియర్ డ్రైవర్లను సత్కరించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ ముత్తుయాదవ్, కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో డీఎం హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, రాజేశ్వరి, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సత్యసాయి విద్యామందిర్ పాఠశాల వార్షికోత్సవం


విద్యార్థులు, నిర్వాహకులతో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

**హైదర్‌నగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** సాయిసేవా సంఘ్ ఆధ్వర్యంలో మూసాపేట హెచ్‌పీరోడ్డులోని శ్రీసత్యసాయి విద్యామందిర్ పాఠశాల వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ సత్యసాయి విద్యామందిర్ పాఠశాల చాలా ప్రాముఖ్యత ఉన్న పాఠశాలని, ఎంతోమంది పేద, అనాథ విద్యార్థులకు ఉచిత విద్య, వసతి కూడా కల్పిస్తూ సొంత పిల్లల్లా చూసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన అభినందించారు. విద్యార్థులు బాగా చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవ సంఘ్ సెక్రటరీ అరుణ, సాయి, వర్కింగ్ సీఈఓ వర్మ, ప్రదీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై నిర్లక్ష్యమేల?

- జంట సర్కిళ్లలో సమాచారం లేకపాయే!

**కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్లలో సమాచార హక్కు చట్టం అమలు కావడం లేదు. 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన సహ చట్టంపై ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. కనీసం ఎవరిని సంప్రదించాలన్నది కూడా లేకపోవడం గమనార్హం. చట్టాన్ని అమలు చేయకపోయినా బోర్డులు అయినా ఏర్పాటు చేశారా అంటే.. అవీ తప్పుల తడకలే. జంట సర్కిళ్ల డీసీలు పదవీ విరమణ చేసి మూడు, నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రస్తుతం పనిచేస్తున్న డిప్యూటీ కమిషనర్ల పేర్లను చేర్చడంలో కూడా నిర్లక్ష్యం చేస్తున్నారంటే దరఖాస్తు చేసుకుంటే సమాధానం ఇచ్చేది ఎవరనే ప్రశ్న తలెత్తుతోంది. దానికి తోడు ఇక్కడ ఐఏఎస్ అధికారి ఉన్నా చట్టాలను అమలు చేయడంలో ఆయన పెద్దగా దృష్టిసారించడం



కూకట్‌పల్లి సర్కిల్‌లో..



మూసాపేట్ సర్కిల్‌లో..

లేదన్న విమర్శలు ఉన్నాయి. జోనల్ కార్యాలయంలో ఉన్న జంట సర్కిళ్ల పరిధిలో సహ చట్టం బోర్డులు ఏర్పాటు కాలేదంటే మిగతా విభాగాల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. భవనం ప్రవేశ సమయంలోనే గత పాత బోర్డులే దర్శనం ఇస్తున్నా కొత్తగా వచ్చిన డీసీల పేర్లను చేర్చకుండా పాలనా విభాగం అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నా వారిని అలర్ట్ చేసే అధికారి లేడు అంటున్నారు. ఇప్పటికైనా సహ చట్టం అమలుకు చర్యలు తీసుకోవాలని వివిధ పనుల నిమిత్తం సర్కిళ్ల కార్యాలయాలకు వచ్చే ప్రజలు కోరుతున్నారు.

# పూర్ణా.. ఆల్ ది బెస్ట్!

- పర్వతారోహకురాలికి జేఎన్‌టీయూ ఉన్నతాధికారుల సత్కారం
- మరోమారు ఎవరెస్ట్‌ను అధిరోహించేందుకు వెళ్తున్న మాలావత్ పూర్ణ
- విద్యార్థుల అభినందనలు

**హైదరాబాద్ సిటీ, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** అతిచిన్న వయస్సులో ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించిన మాలావత్ పూర్ణను జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు ఘనంగా సత్కరించారు. విద్యార్థి సంఘాల ఆహ్వానం మేరకు గురువారం యూనివర్సిటీకి వచ్చిన పూర్ణ.. యూనివర్సిటీ రిజిస్ట్రార్, రెక్టార్, ప్రిన్సిపాల్‌తో పాటు పలు విభాగాల డైరెక్టర్లను మర్యాద పూర్వకంగా కలిశా రు. ఆపై పలువురు సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థులతో మాలావత్ పూర్ణ తన పర్వతారోహణ అనుభవాలను పంచుకున్నారు. మాలవత్ పూర్ణ మాట్లాడుతూ... పర్వతారోహణ, ట్రెక్కిం గ్, అడ్వెంచర్ చేయాలనుకునే ఔత్సాహిక విద్యార్థిని విద్యార్థులకు తానే స్వయంగా శిక్షణ ఇస్తానని తెలిపారు. ఫిబ్రవరి 8న మరోమారు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేందుకు సమాయత్తమవుతున్న మాలావత్ పూర్ణకు విద్యార్థి సంఘాల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. పూర్ణను సత్కరించిన వారిలో యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నర్సింహరెడ్డి, డైరెక్టర్లు వసుమతి, సుషమా, అరుణకుమారి, గిరిధర్, సమన్వయకర్తలు శోభారాణి, మాధవీకుమారి, సాహా చత్రపతి, పలువురు విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఉన్నారు.


పూర్ణను సత్కరిస్తున్న జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, పలువురు డైరెక్టర్లు



## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లోకిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.28, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.40, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.22, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.21, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.27, కీర రూ.28, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.65, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.39, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, పచ్చిబఠాణి రూ.35, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.40, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.65, లోబా రూ.25, ఆకాకరకాయ రూ.60. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9.30 వరకే ఉంటాయి.

## ప్రశ్నిస్తే నిర్బంధిస్తారా?


కార్పొరేటర్ శ్రీనివాసరావును వాహనంలో స్టేషన్‌కు తీసుకెళ్తున్న పోలీసులు

**కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నించే గొంతుకను నిర్బంధిస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కౌన్సిల్‌లో ప్రజల పక్షాన మాట్లాడే హక్కు తమకు లేదా? ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రజల తరపున తాము మాట్లాడితే పోలీస్ స్టేషన్‌కు తరలిస్తారా అని మండి పడ్డారు. ఏది ఏమైనా ప్రజల పక్షాన పోరాడతామని, ప్రజా సమస్యలే మా ఎజెండా అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తమ పోరాటం ఆగదన్నారు.

## సాయి పూజలు


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**బాలానగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** బాలానగర్ డివిజన్ సాయినాగేంద్ర ఆలయంలో గురువారం ఆలయ కమిటీ చైర్మన్ అంబటి సునిల్‌కుమార్ ఆధ్వర్యంలో సాయినాథుడి పూజలు ఘనంగా జరిగాయి. మౌని అమావాస్య అనంతరం వచ్చిన గురువారం కావడంతో సాయిభక్తులు పెద్దలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి


ఎమ్మెల్యేతో భేటీ అయిన అల్లాపూర్ ముస్లిం మత పెద్దలు, స్థానికులు

**అల్లాపూర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** అల్లాపూర్ డివిజన్‌కు సంబంధించిన పలువురు ముస్లిం నేతలు, మసీద్ ప్రతినిధులు గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో ఆయన క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈసందర్భంగా వారు డివిజన్‌లో పలు ఖబ్రస్తాన్‌లలో నెలకొన్న సమస్యలు, వాటిల్లో ఏర్పాటు చేయాల్సిన వసతులపై ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. సమస్యలను ఆలకించిన ఎమ్మెల్యే కృష్ణారావు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, శుక్ర, శనివారం తానే స్వయంగా అల్లాపూర్‌లోని ముస్లిం గ్రేవ్ యార్డులను పరిశీలిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఎండీ. గౌసుద్దీన్, మతపెద్దలు పాల్గొన్నారు.

## శ్మశానవాటిక సమస్యలను పరిష్కరిస్తాం

**హైదర్‌నగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** అల్లాపూర్ డివిజన్‌కు సంబంధించిన ముస్లింలు స్థానికంగా ఉన్న శ్మశాన వాటిక సమస్యలపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి వివరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

**కూకట్‌పల్లి, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లికి చెందిన 27మంది లబ్ధిదారులు సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరకాస్తు చేసుకున్నారు. వారికి మంజూరైన రూ. 13లక్షల 52వేలు చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**బాలానగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన సుశాంత్‌కు మంజూరైన రూ.60,000 సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు ను కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ గురువారం సుశాంత్ నాయనమ్మ సుగుణకు అందజేశారు.

- మరో కార్యక్రమంలో జవహర్ బాల్మంచ్ సంస్థ రూపొందించిన 2025 క్యాలెండర్‌ను బండి రమేష్ పార్టీ నాయకులు, బాల్మంచ్ సంస్థ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు., కార్యక్రమంలో నాగిరెడ్డి, లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుష్పారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బాల్మంచ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

**కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 30 (ఆంధ్రజ్యోతి):** టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్‌లో భాగంగా పనుల కోసం శుక్రవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గోకుల్ ప్లాట్స్, ఆరోఫేజ్, సర్దార్‌పటేల్ నగర్, భగత్‌సింగ్ నగర్ ఫేజ్-2, వసంతనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

### కేపీహెచ్‌బీ హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో..

**హైదర్‌నగర్:** కేపీహెచ్‌బీ హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శాతవాహన నగర్, హైదర్‌నగర్ గ్రామం, గౌతమినగర్, శ్రీనివాసకాలనీ, లేక్‌వ్యూ కాలనీ, శుభోదయకాలనీ, వర్‌టెక్స్ విల్లాస్, హెచ్ఎంటీ హిల్స్, జేఎన్‌టీయూ పోలీస్‌స్టేషన్, జలవాయువిహార్, అడ్డగుట్టలో విద్యుత్ ఉండదన్నారు.

- మధ్యాహ్నం 1నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎల్లమ్మబండ, మహంకాళినగర్, ఇందిరాహిల్స్, శంషిగూడ, చంద్రమ్మనగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

### హత్య చేసి తెచ్చి పడేసి ఉంటారని అనుమానాలు


పోలీసులు స్వాధీనం చేసుకున్న వ్యక్తి మృతదేహం ఇదే

**బాలానగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి):** బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి ఖేతాన్ ఫ్యాన్ కంపెనీ సమీపంలో గురువారం 35-38 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి మృతదేహాన్ని బాలానగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేక పోగా ఎడమ చేతివైపు ఉన్న చెవి నుంచి రక్త వస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడిని కొందరు గుర్తించి అతడు ఆటో డ్రైవర్ అని పోలీసులుకు చెప్పినట్లు తెలిసింది. బాలానగర్ ఏసీపీ నేతృత్వంలో సీఐ నర్సింహరాజు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య

**పేట్‌బషీరాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి):** ఆర్థిక పరిస్థితులు బాగాలేక, చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురైన ఓ వ్యక్తి ఆఫీసు కార్యాలయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్ వర్దన్ తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లి పురపాలకసంఘంలోని శ్రీ రెసిడెన్సీ ప్లాట్ నంబరు 502లో నివసిస్తున్న ముత్యాల వేణుగోపాల్‌రెడ్డి(39) బిల్డర్‌గా పని చేస్తున్నాడు. ఆర్థిక పరిస్థితులు బాగాలేక కొంతమంది వద్ద అప్పులు చేశాడు. ఆ అప్పులు తీర్చలేక మనోవేదనకు గురయ్యాడు. జీవితంపై విరక్తి చెంది ఈ నెల 29న సాయంత్రం గుండ్లపోచంపల్లిలోని ఏజీ కాలనీలోని ఆయన కార్యాలయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ నోట్‌లో తాను చేసిన అప్పులు తీర్చలేక చనిపోతున్నట్లు రాసి ఉంది. మృతుడి తండ్రి యేసిరెడ్డి ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


గచ్చిబౌలి సైబరాబాద్ సీపీ కార్యాలయంలో గాంధీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీ అవినాష్ మహంతి, పోలీసులు అధికారులు


గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, రోజాదేవి తదితరులు


కూకట్‌పల్లిలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణరావు


వివేకానందనగర్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు గోపాలరావు, నాయకులు

# మహాత్మాగాంధీకి నివాళి

**కాంగ్రెస్ పార్టీ 420 హామీలపై గాంధీ విగ్రహాలకు వినతి**


బాలానగర్ పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొండకింది పుష్పారెడ్డి, నాయకులు

**కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, రోజాదేవి, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, రంగారావు కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 420 రోజులైనా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మహాత్మా గాంధీకి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి ప్రసాదించాలని విన్నవించారు. కార్యక్రమంలో వెంకటేష్ చౌదరి, కృష్ణారెడ్డి, రాజేష్ రాయ్, పాతూరి గోపి, జన్ను సాయిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### హామీలు నెరవేర్చాలని గాంధీకి వినతి

**కూకట్‌పల్లి/హైదర్‌నగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** ముఖ్యమంత్రి అధికారంలోని వచ్చి 420 రోజులు అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చలేదని, ఇప్పటికైనా నెరవేర్చాలని కూకట్‌పల్లిలో గాంధీ విగ్రహానికి కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు వినతిపత్రం అందజేశారు. గురువారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశానికి వెళ్తున్న కార్పొరేటర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు.

### ప్రశ్నిస్తే నిర్బంధాలా..?

ప్రజల పక్షాన పోరాడుతున్న గొంతుకలను నొక్కుతున్నారనీ ప్రశ్నిస్తే పోలీసులతో నిర్బంధం చేస్తారా అని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. జీహెచ్ఎంసీలో నిధులు లేవని చెప్పడం సిగ్గుచేటన్నారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశాలకు వెళ్లిన బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేసి రామ్‌గోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

**ఫతేనగర్:** ఫతేనగర్ జింకల వాడ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, పండాల సతీష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

### మూసాపేటలో..

**కూకట్‌పల్లి:** మూసాపేటలోని కాంగ్రెస్ వార్డ్ కార్యాలయం సమీపంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంతోష్, బాస్కర్, నర్సింహయాదవ్, కొండల్, మోసిన్, వినోద్‌కుమార్, నయిమ్, గణేశ్, ముస్తాఫా పాల్గొన్నారు.

### భరత్‌నగర్‌లో

**ఫతేనగర్/బాలానగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** ఫతేనగర్ భరత్‌నగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో భరత్‌నగర్ పార్కుల్లోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రవీందర్, భిక్షపతి, వెంకటేశ్వర్లు, బుచ్చిబాబు, పాండు ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, శివరాజ్, పట్టాబిరెడ్డి, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

### ట్రై కమిషనరేట్ల పరిధిలో గాంధీకి నివాళి

**హైదరాబాద్ సిటీ, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సీవీ ఆనంద్, గచ్చిబౌలిలోని సైబరాబాద్ సీపీ కార్యాలయంలో అవినాష్ మహంతి, రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ బాబు గురువారం గాంధీ చిత్ర పటాలకు నివాళులర్పించారు. శాంతియుత మార్గంలో ఎన్నో పోరాటాలు జరిపి దేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నడిపి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కమిషనర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మూసాపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ బీబ్లాక్ అధ్యక్షుడు వేణు


జింకల వాడలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం

### ఆస్తి పన్నుల వసూళ్ల టార్గెట్‌కు చేరువలో

# కుత్బుల్లాపూర్ సర్కిల్

**కుత్బుల్లాపూర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) :** నగర శివారు కుత్బుల్లాపూర్ - 25 సర్కిల్ అధికారులు, సిబ్బంది ఆస్తి పన్నుల వసూళ్లలో దూసుకెళ్తున్నారు. ఉన్నతాధికారులు ఇచ్చిన టార్గెట్‌ను చేరుకునేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. సర్కిల్ పరిధిలో రంగారెడ్డినగర్, సుభాష్‌నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్‌లున్నాయి. నాలుగు డివిజన్లలో 65,454 నివాసాలు, పరిశ్రమలు, వ్యాపార సముదాయాలున్నాయి. అయితే ఉన్నతాధికారులు ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 ముగింపు మార్చి 31వ తేదీ వరకు రూ.60కోట్ల పన్నులు వసూలు చేయాలని ఆదేశించగా, రెండు నెలలు ముందుగానే ఇప్పటికే రూ.42.9కోట్ల పన్నులను వసూలు చేశారు. గడువులోగా వందశాతం వసూలు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత సంవత్సరం రూ.52 కోట్ల పన్నులను ప్రజలు చెల్లించారు.

**రెడ్ నోటీసులు జారీ**

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో వేలమంది ఆస్తిపన్నులు కట్టడంలేదని అధికారులు ఇప్పటికే గుర్తించారు. 21,723 మంది పన్నులు చెల్లించకపోవడంతో అందరికీ రెడ్ నోటీసులు జారీ చేయడానికి రంగం సిద్ధం చేశారు. ఇప్పటివరకు 13,065 మందికి నోటీసులు అందజేసినట్లు డీసీ నర్సింహ తెలిపారు. మిగతా వారికి కూడా నోటీసులు అందజేస్తామని వెల్లడించారు.

**చెల్లించకపోతే చర్యలు**

సర్కిల్ పరిధిలోని ప్రజలు పన్నులు చెల్లించేందుకు రెండు నెలల ముందుగానే వచ్చారు. కట్టని వారందరికీ నోటీసులు అందజేస్తాం. పన్నులు చెల్లించకుంటే ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అవసరమైతే ఆస్తులను జప్తు చేసేందుకు వెనుకాడేదిలేదు.



- నర్సింహ, సర్కిల్ డీసీ, కుత్బుల్లాపూర్


కమిటీ సభ్యులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

### వైభవంగా జాతరను నిర్వహించాలి: ఎమ్మెల్యే

**షాపూర్‌నగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** ఫిబ్రవరి 9న జరుగనున్న సూరారం కట్టమైసమ్మ జాతర నిర్వహణ, పూజలకు 129వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యన్నారాయణలు రూ.21వేలు విరాళాన్ని ఆలయకమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసంవత్సరం జాతర వైభవంగా నిర్వహించాలన్నారు.

### అమ్మవారి కల్యాణ మహోత్సవం

**పేట్‌బషీరాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి):** జీడిమెట్ల డివిజన్‌లోని హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నాలుగో వార్షికోత్సవాన్ని ఆలయ, కాలనీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితులు నిర్వహించారు. భక్తులు కల్యాణాన్ని తిలకించి, మొక్కులు చెల్లించుకొని, తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఆలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారం, శఠగోపురం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కుంట సిద్ధి రాములు, ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ టి.రాజేశ్వర్, ఆర్థిక కార్యదర్శి డి.బాలరాజు, ప్రభాకర్‌రెడ్డి, మల్లేశం, రామ్మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, జీవన్‌దాస్, రాజు, భక్తులు పాల్గొన్నారు.

### పదవీ బాధ్యతలు

దుండిగల్ మున్సిపల్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణరావు జీహెచ్ఎంసీకి బదిలీపై వెళ్లారు. ఆయనస్థానంలో భూదాన్ పోచంపల్లి కమిషనర్ ఎస్ వెంకట్రావ్‌నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు.



- దుండిగల్ (ఆంధ్రజ్యోతి)


అమ్మవారిని దర్శించుకుంటున్న భరత్‌సింహారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు

### జగదాంబ దుర్గాదేవిని దర్శించుకున్న ప్రముఖులు

**షాపూర్‌నగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధి న్యూశివాలయనగర్‌లో గల జగదంబ దుర్గాదేవి జాతర సందర్భంగా గురువారం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్‌సింహారెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. జాతర నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో జగదాంబదేవి ఆలయ వ్యవస్థాపకులు దుర్గాదాస్ మహారాజ్, నాగరాజు, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, సాయిలు, సుదర్శన్, భక్తులు పాల్గొన్నారు.

### ఇక్కడ అంత్యక్రియలు..

# అతికష్టం



- శివాలయనగర్ శ్మశానవాటికలో దహన సంస్కారాలకు ఇబ్బందులు
- పెరిగిన పిచ్చిమొక్కలు
- నీటి వసతి లేక అవస్థలు
- పట్టించుకోని అధికారులు

**షాపూర్‌నగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** శ్మశాన వాటికలో చనిపోయిన వారికి అంత్యక్రియలు నిర్వహించుకొనేందుకు సరైన సదుపాయాలు లేక పలు కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని శివాలయనగర్‌లోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించుకొనేందుకు సదుపాయాలు లేక ఇక్కడ దహన సంస్కారాలు జరుపుకొనేందుకు అవస్థలు పడుతున్నారు. కాలుపెట్టడానికి వీలులేకుండా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, కంకర తేలిన రాళ్ళు, చెత్త చెదారంతో అపరిశుభ్రంగా మారింది. టాయిలెట్స్, నీటి వసతి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. శ్మశానవాటిక ఇప్పటికే కబ్జాదారుల వశం కాగా ఉన్నదాన్నైనా కాపాడటంలో అధికారులు విఫలం అవుతుండటంతో పాటు వసతులు కల్పించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు


శ్మశాన వాటిక ప్రధాన ద్వారం

**పిచ్చి మొక్కలతో నిండిపోయిన శ్మశానం**

శ్మశాన వాటికలో కాలు పెట్టడానికి వీలు లేనంతగా పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో అంత్యక్రియలు నిర్వహించుకొనేందుకు వీలులేకుండా పోతోంది. అధికారులు

శ్మశాన వాటిక

స్పందించి చదును చేయించాలని, కబ్జాకు గురైన స్మశానవాటిక స్థలాన్ని పరిరక్షించాలని కోరుతున్నారు.

**అవస్థలు తప్పడం లేదు**

శివాలయనగర్‌లో ఉన్న శ్మశానవాటికలో అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు. వర్షం వచ్చిందంటే మోకాళ్ళ లోతు నీటిలోనే అంత్యక్రియలు నిర్వహించాల్సివస్తోంది. స్నానాల గదులు, టాయిలెట్స్ సరిగాలేక అంత్యక్రియల అనంతర కార్యక్రమాలు జరుపుకోవడానికి వీలులేకుండా పోతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.

**వాచ్‌మన్‌ను నియమించాలి**



సుమారు పది కాలనీలకు చెందిన ప్రజలు ఈ శ్మశానవాటికలోనే అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఇక్కడ తగిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్ర సమయంలో అంత్యక్రియలు నిర్వహించుకొనే వారికి విద్యుత్ సౌకర్యం లేదు. సరైన నీటివసతి లేక అవస్థల నెదుర్కొంటున్నారు. అంత్యక్రియల అనంతరం మిగిలిపోయిన మృతదేహ భాగాలను కుక్కలు పక్కనే ఉన్న ఇళ్లలోకి తీసుకొస్తున్నాయి. వాచ్‌మన్ లేకపోవడం ఇలా జరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. కనీసం వాచ్‌మన్ నియమించాలి.

- మహేష్‌గౌడ్, రాజీవ్‌గాంధీనగర్

**సమస్యలు పరిష్కరించాలి**



ఇక్కడ నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మృతి చెందిన వారికి దహన సంస్కారాలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే అంతా చెరువును తలపిస్తుంది. పైకాలనీల నుంచి వచ్చే మురుగునీరు ఇక్కడికే రావడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. అధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలి.

- వెంకటేష్, శివాలయనగర్

**ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్**

### మరమ్మతులు చేసిన సిబ్బంది

**గాజులరామారం, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** జలమా? గరళమా? మురుగు నీటిని తాగేదెలా అని ఆంధ్రజ్యోతిలో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గాజులరామారం డివిజన్‌లోని చంద్రగిరినగర్‌లో జలమండలి మేనేజర్ ఝాన్సీ పర్యటించారు. చంద్ర టగిరినగర్‌లో లీకేజీ అవుతున్న ప్రాంతాలను, పగిలిన పైప్‌లకు మరమ్మతులు చేయించారు. కాలనీ వాసులు 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలియజేశారు.



### 2న ముదిరాజ్ సంఘం సర్వసభ్య సమావేశం

**పేట్‌బషీరాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజవర్గం ముదిరాజ్ సంఘం సర్వసభ్య సమావేశం వచ్చే నెల 2న నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు సారా శంకర్‌ముదిరాజ్, ఉపాధ్యక్షులు జింకల వెంకటేష్ ముదిరాజ్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతల్ డివిజన్‌లోని హెచ్ఎంటీ కాలనీ, పోచమ్మ ఆలయ ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నూతన కమిటీ, మహిళా కమిటీ, యూత్ కమిటీలను ఎన్నుకుంటారన్నారు. భవిష్యత్తు కార్యాచరణ, సభ్యులు పాటించాల్సిన నియమ నిబంధనలపై చర్చ కొనసాగుతుందన్నారు.


గాంధీజీకి నివాళులర్పిస్తున్న కార్మిక నాయకులు చింతల నాగరాజు

### ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) :** కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి మహేంద్రనగర్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి కార్మిక నాయకులు చింతల నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గూడ ఐలయ్య, దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకులకు బుద్ధిని ప్రసాదించు మహాత్మా

- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**పేట్‌బషీరాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) :** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ పాలకులకు బుద్ధిని ప్రసాదించు మహాత్మా అంటూ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు అన్నారు. ప్రజలకు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటికి 420 రోజులు పూర్తయ్యాయని తెలిపారు. బీఆర్ఎస్ పిలుపు మేరకు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జీడిమెట్ల చౌరస్తా వద్ద గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. గాంధీ విగ్రహానికి 420 హామీలతో ప్రచురించిన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారమే లక్ష్యం అనే రీతిలో అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. అభయ హస్తం అంటూ అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుంచే ప్రజల పాలిట భస్మాసుర హస్తంగా పాలన తయారైందని పేర్కొన్నారు. మార్పు పేరుతో అమాయక ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన పాలకులు వారి అనాలోచిత నిర్ణయాలతో 420 రోజుల పాలనలో వంద మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇదేనా మీరు కోరుకున్న మార్పు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కె. జగన్, మంత్రి సత్యనారాయణ, యువజన విభాగం అధ్యక్షులు డి. సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్‌రామ్‌రెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.


మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ 420 హామీల పత్రాలతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి

**దుండిగల్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) :** దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులుగా పీసరి కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ నాయకులు, కార్యకర్తలతో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నివాసానికి వారు తరలివెళ్లారు. ఈటల కృష్ణారెడ్డికి శాలువా కప్పి అభినందించారు.

అనంతరం ఈటల మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పార్టీని మరింత ముందు తీసుకు వెళ్లాలని, ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్‌కు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న, దుండిగల్ మున్సిపాలిటీలో విలీనం చేసిన నాగులూరు గ్రామం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

బౌరంపేట ప్రభుత్వ పాఠశాలకు స్థలం కేటాయించాలని, నాగులూరు గ్రామంలో రోడ్లు, శ్మశానవాటిక, బస్సు సౌకర్యం, రేషన్ దుకాణం లేక అయిదు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని ఎంపీకి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్, కౌన్సిల్ మెంబర్ మల్లేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మోర్చా అధ్యక్షులు ఎ.ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.


పీసరి కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న ఈటల రాజేందర్

### సాయిబాబా ఆలయంలో పూజలు

**నిజాంపేట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి):** నిజాంపేట్ కార్పొరేషన్‌లోని ప్రగతినగర్ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ నిర్వహించిన పూజల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, కుత్బుల్లాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో అద్దంకి దయాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రావణ్‌కుమార్, సుధీర్‌రెడ్డి, అరవింద్, రాములు నాయక్, ఇంద్రజిత్, సల్మాన్‌రాజ్, రంగ య్య, మల్లిఖార్జున్, రవీందర్, తులసిదాస్ పాల్గొన్నారు.


నాయకులతో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్యలు

**పేట్‌బషీరాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) :** గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే మున్సిపాలిటీలోని సమస్యలకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కొంపల్లి మున్సిపల్ పరిధిలోని దూలపల్లి రోడ్డు, న్యూజీవీడు సీడ్స్, కొంపల్లి శివాలయం, బ్రాబ్రా విల్లాస్, ఆదిత్యా రాయల్ పార్కు, అపర్ణ ఫామ్‌గ్రో, సిల్వర్ లీఫ్‌విల్లాస్, గ్రీన్‌కౌంటీ, అపర్ణ ఫేజ్-౩లో ఆయన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. సమస్యలను కాలనీ వాసులు ఆయనకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకవెళ్లి, నిధులు మంజూరి చేసే బాధ్యతను తీసుకుంటానన్నారు. అపర్ణ ఫామ్‌గ్రోలో నిల్వ ఉన్న మురుగునీటిని బయటకు పంపించేందుకు పైప్‌లైన్ పనులు చేయిస్తానన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీహరితో మాట్లాడి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషిచేయాలని సూచించారు. డీఈకి మురుగునీటి పైప్‌లైన్ పనుల నివేదికలు త్వరగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. ప్రశాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శివకుమార్ గౌడ్, మోహన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచంద్రరావు, ఆంజనేయులు, రామ్‌గౌడ్, షాకీర్, శ్రీనివాస్‌యాదవ్, నాగేందర్, చంద్రనాయక్, కాలనీల అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


డీఈతో కలిసి మ్యాప్‌ను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ నాయకులు

### అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య

**పేట్‌బషీరాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి):** ఆర్థిక పరిస్థితులు బాగా లేక, చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురైన ఓ వ్యక్తి ఆఫీసు కార్యాలయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లి పురపాలకసంఘంలోని శ్రీ రెసిడెన్సీ, ఫ్లాట్ నంబరు 502లో నివసిస్తున్న ముత్యాల వేణుగోపాల్ రెడ్డి(39) బిల్డర్‌గా పని చేస్తున్నాడు. ఆర్థిక పరిస్థితులు బాగాలేక కొంతమంది వద్ద అప్పులు చేశాడు. ఆ అప్పులు తీర్చలేక మనోవేదనకు గురయ్యాడు. జీవితంపై విరక్తి చెంది ఈ నెల 29న సాయంత్రం గుండ్లపోచంపల్లిలోని ఏజీ కాలనీలోని ఆయన కార్యాలయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ నోట్‌లో తాను చేసిన అప్పులు తీర్చలేక చనిపోతున్నట్లు రాసి ఉంది. మృతుడి తండ్రి యేసిరెడ్డి ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


వేణుగోపాల్‌రెడ్డి (ఫైల్)



# బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా

**జీడిమెట్ల, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** గత తొమ్మిది సంవత్సరాలుగా కుత్బుల్లాపూర్ ప్రజలను ఎమ్మెల్యే వివేకానంద్ మోసం చేస్తున్నారని, ఆరువందల కోట్ల రూపాయాల వ్యయంతో అభివృద్ధి పనులు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని బీజేపీ నాయకులు ఆకుల సతీష్, జైశంకర్‌గౌడ్‌లు ఆరోపించా రు. అలాగే సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు స్టీల్ బ్రిడ్జిని నిర్మించడంలో పూర్తిగా విఫలమయ్యారని గురువారం పైప్‌లైన్ రోడ్డులో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. 56కోట్ల నిధులు మంజూరు అయ్యాయని చెబుతున్నా ఇప్పటి వరకు టెండర్లు పిలవకపోవడం మోసమన్నారు. కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసీ అధికారులు స్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోయినా కనీసం సిమెంట్ బ్రిడ్జి అయినా నిర్మించాలని కోరారు. కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, సుచిత్రా వైపు ప్రయాణించే ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని, ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పులిబలరాం, శంకరన్, మనీష్, సరోజ్, అరుణ్‌ఆవు, తిలక్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు ఆకుల సతీష్


ధర్నాలో పాల్గొన్న బీజేపీ నాయకులు

### భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలి

**జీడిమెట్ల, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డును బలోపేతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.యూసుఫ్ అన్నారు. జీడిమెట్లలోని పొట్లూరి నాగేశ్వరరావు భవన్‌లో గురువారం భవన నిర్మాణ కార్మికుల మొదటి మహాసభ నిర్వహించారు. ఈ బోర్డును ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందుకోలేకపోతున్నారన్నారు. సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం పోరాటాలు చేసేది కేవలం సీపీఐ, ఏఐటీయూసీ, ఎర్రజెండాలు మాత్రమేనన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఉమామహేష్, అధ్యక్షులుగా హరినాథ్, కార్యదర్శి సాయిలు, ఉపాధ్యక్షులు బాలాజీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో స్వామి, శ్రీనివాస్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



కోకిలను సన్మానిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా

**రాయదుర్గం, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** గచ్చిబౌలి ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించిన బి.కోకిల ఉద్యోగ విరమణ అభినందన సభకు స్పీకర్ గడ్డం ప్రసాద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా స్పీకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పదవీ విరమణ చేస్తున్న కోకిలను శాలువాతో సత్కరించి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని, 34ఏళ్లుగా ఎంతోమంది భావి భారత పౌరులను తీర్చిదిద్దిన కోకిల తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్, సాయిబాబాను పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యవర్గ సమావేశం




కార్యక్రమంలో కొప్పుల వెలమ పోలినాటి వెలమ ఫెడరేషన్ ప్రతినిధులు

**మియాపూర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కొప్పుల వెలమ పోలినాటి వెలమ ఫెడరేషన్ ముఖ్య కార్యవర్గ సమావేశం మియాపూర్ జేపీఎన్‌నగర్‌లోని గంగాధర్ అతిథి గృహంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఫెడరేషన్ ముఖ్య కార్యదర్శి దత్తి కృష్ణమనాయుడు అధ్యక్షత వహించారు. సమావేశంలో అధ్యక్షుడు పానారావు మాట్లాడుతూ.. 2014 ఆగస్టులో నిర్దాక్షిణ్యంగా తెలంగాణ రాష్ట్ర బీసీ జాబితా నుంచి 26కులాలను తొలగించడం జరిగిందన్నారు. తొలగించిన కులాల్లో కొప్పుల వెలమ, పోలినాటి వెలమ కులాలు ఉన్నాయని, దీనిపై ఆ రోజు నుంచి పోరాటం చేస్తున్నామని, భవిష్యత్‌లో పోరాటం ఉధృతం చేస్తామన్నారు. గౌరవ అధ్యక్షుడు అప్పారావు మాట్లాడుతూ.. మా రెండు కులాలకి జరిగిన నష్టం ఎవరు పూరించలేనిదని దీనివల్ల విద్యా, ఉద్యోగాల మీద ఎంతో ప్రభావం చూపించిందన్నారు. బీసీ జాబితా నుంచి తొలగించిన 26 కులాల వారితో కలిసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

**మియాపూర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. గురువారం ప్రవేశపెట్టిన గ్రేటర్ హైదరాబాద్ బడ్జెట్ సమావేశంలో నిధుల కేటాయింపుపై జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి అభివృద్ధికి నిధులు కేటాయించాలని మేయర్‌ను కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి సమస్య పరిష్కారానికి, సీసీరోడ్లు, ఇతర మౌలిక వసతుల సమస్యలపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

# పట్నంలో పల్లెజాతర..

- నేటి నుంచి అపర్ణ సరోవర్‌లో..
- పరమేశ్వరుడి ప్రభల తీర్థం



నల్లగండ్ల అపర్ణసరోవర్‌లో పల్లెజాతరలో భాగంగా ప్రభల ఊరేగింపు, వివిధ దేవతమూర్తుల వేషధారణలో చిన్నారులు (ఫైల్)

**గచ్చిబౌలి, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లి నల్లగండ్లలోని అపర్ణ సరోవర్‌లో పల్లె జాతరకు సర్వం సిద్ధం చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరకు పరిసర ప్రాంతాల ప్రజలతో పాటు మినీ ఇండియాగా పేరొందిన అపర్ణ సరోవర్‌లో సందడి మొదలైంది. ప్రభల తీర్థం జాతర ఈనెల 31, ఫిబ్రవరి 1,2 తేదీల్లో వైభవంగా భక్తుల ఆనందోత్సాహాల మధ్య నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. 450 ఏళ్ల నుంచి తూర్పు గోదావరి జిల్లా కోనసీమ ప్రాంతంలో పరమశివునికి ప్రభల తీర్థం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రజలను రక్షించుటకై ఉమామహేశ్వరుడు 11గ్రామాల ప్రజలు ఏకమై తరలివచ్చి పరమశివుడు వచ్చాడని భక్తుల విశ్వాసం. ఇలాంటి జాతరను నగర శివారులోని అపర్ణ సరోవర్‌లో కూడా 2016నుంచి ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు. ఆ ఉత్సవాలను శుక్రవారం ఉదయం నుంచే కార్యక్రమాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. శాంతి సరోవర్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు నివాసం ఉంటారు. ఈ మూడు రోజులు తమ ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంటుంది. వారంత కలిసి ప్రభలతీర్థం జరుపుకోవడం ఇక్కడ విశేషం. అపర్ణ సరోవర్‌లో కోనసీమ ప్రాంతానికి చెందిన పోచిరాజు బీమశంకర్ అనే వ్యక్తి ఇక్కడ ప్రారంభించారు. ఆయన ప్రస్తుతం లేకపోయిన ఆయన కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి ప్రతి యేట క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

### జాతర విశిష్టత

ఈ జాతర విశిష్టత గురించి నిర్వాహకులు చెబుతూ ప్రాచీన గ్రామీణ వాతావరణం, కబురులు, చర్చలకు పరిమితం కాకూడదనే ఉద్దేశంతో ఆ నాటి సంస్కృతి నేటి తరానికి అందించేందుకు పల్లె సంబరాల పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పల్లె జాతర వాతావరణమే ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోందని వారు తెలిపారు. ముఖ్యంగా ప్రభలను తయారు చేసే విధానం ఎదురుతో కట్టి రంగురంగుల బట్టలతో చుట్టడం, గుమ్మడి కాయలు, వరి కంకులు, పసిడి కుండలు, పాల వెల్లులు తదితర వాటితో అలంకరించి గంటలు ఏర్పాటు చేస్తారు. ముందుగా స్వామివారికి దూప హారతి, విశేష పూజలు నిర్వహిస్తారు. స్థానిక భక్తులు, ప్రజలు ప్రభలను తమ భుజాలపై ఎత్తుకుని ఎంతో ఉత్సాహంగా ఈశ్వరుడిని అపర్ణ సరోవర్‌లో ఊరేగిస్తారు. ఈ ఏడాది ప్రత్యేకంగా మహాలింగ మందిరాన్ని నిర్మిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.



కట్టెల పొయ్యిమీద వంట చేస్తున్న మహిళలు (ఫైల్)

### గ్రామీణ ఆటలు ప్రత్యేక ఆకర్షణ

ఈ జాతరలో గ్రామీణ ఆట లు ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యంగా మహిళలు ఎంతో స్త్రీశక్తిగా భా వించి పసుపు, కుంకుమ రాసుకుని మహిళలకు పారాణి పెడతారు. మహిళలందరూ ఒక చోట చేరి కట్టెల పొయ్యిమీద పాయ సం వండి వేడివేడిగా అరటి ఆకుల్లో వడ్డిస్తారు. దీంతో ఇక్కడ జాతీర వాతావరణం సంతరించుకుంటుందని వివరించారు. ఈ జాతరలో రంగురాట్నం, చిలక జోష్యం, కుమ్మరి పనిముట్లు, వీధి గారడి, రథం, ముగ్గుల సవ్వడి, అష్టాచమ్మ, తాడు గుంజుడు ఆటలు, బజ్జీలు, బూరెల ఆగళ్లు ఇలాంటి ఎన్నో అంగళ్లతో వివిధ ప్రాముఖ్యత గాంచిన వస్త్ర కంపెనీలు కూడా తమ దుకాణాలు ఏర్పాటు చేస్తారు. ప్రత్యేకంగా ఈ ఏడాది జాతర విశేషాలు భారతదేశంలో అంతరించిపోతున్న గ్రామీణ ప్రాంత కళలను పరిశోధన చేసి దేవరపెట్ట ఆటలను జాతరలో ప్రవేశపెట్టడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. శివభక్తులు దేవర పెట్టివారు తమ మాయలు, మంత్రాలతో ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్నట్టుగా సృష్టించడమే ఓ అరుదైన విషయం. ఇలాంటి ఆటలు, హస్తకళల వర్క్‌షాపు ప్రముఖంగా ఇక్కడ ప్రదర్శించడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీసత్యసాయి విద్యామందిర్ పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థులు, నిర్వాహకులతో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

**హైదర్‌నగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** సాయిసేవా సంఘ్ ఆధ్వర్యంలో మూసాపేట హెచ్‌పీరోడ్డులోని శ్రీసత్యసాయి విద్యామందిర్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరయ్యారు. ఈసందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. సత్యసాయి విద్యామందిర్ పాఠశాల చాలా ప్రాముఖ్యత ఉన్న పాఠశాలని ఎంతోమంది పేద, అనాథ విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పిస్తూ సొంత పిల్లల్లా ఆలనాపాలన చూసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన అభినందించారు. విద్యార్థులు బాగా చదివి భవిష్యత్‌లో ఉన్నతశిఖరాలు అధిరోగించాలని సూచించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవ సంఘ్ సెక్రటరీ అరుణ, సాయి, వర్మస్టిల్ సీఈఓ వర్మ, ప్రదీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ పత్రాలు పంపిణీ

**హైదర్‌నగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** వెంకటేశ్వరనగర్ కాలనీ మల్లారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొంది బిల్లుల పరిహారార్థం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేశాడు. అతడికి రూ.4.10లక్షలు మంజూరైన పత్రాలను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, సత్యంగుప్తా, అంకరావు, అమర్, కరుణాకర్, హరికృష్ణ, కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 6, 7 తేదీల్లో ఢిల్లీలో ఓబీసీ జాతీయ సదస్సులు



చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

**బర్కత్‌పుర, జనవరి 30 (ఆంధ్రజ్యోతి):** జనగణనలో కులగణన చేపట్టడం, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం, క్రిమిలేయర్‌ను పూర్తిగా రద్దు చేయడం వంటి డిమాండ్లతో ఫిబ్రవరి 6, 7 తేదీలలో ఢిల్లీలో ఓబీసీ జాతీయ సదస్సులు నిర్వహించనున్నట్లు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. గురువారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి చెరుకుల సుగుణపతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణల ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీ విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. 2 లక్షల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని, హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. బీసీ పారిశ్రామిక పాలసీలో 50 శాతం కోటా ఇవ్వాలన్నారు. ఢిల్లీలో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సుల్లో అన్ని పార్టీల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, జి.అనంతయ్య, మట్ట జయంతిగౌడ్, సుధాకర్, మణికంట, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**మియాపూర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** భిక్షపతి విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ ఉండదని తెలిపారు. కైలాష్‌నగర్, టిక్నో అపార్ట్‌మెంట్స్ జవహర్‌కాలనీ రోడ్డు నెంబర్ 4,5,6, విద్యుత్ ఉండదు.

● **హైదర్‌నగర్:** కేపీహెచ్‌బీ హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అధికారులు తెలిపారు. శాతవాహననగర్, హైదర్‌నగర్ గ్రామం, గౌతమినగర్, శ్రీనివాసకాలనీ, లేక్‌వ్యూకాలనీ, శుభోదయకాలనీ, వర్‌టెక్స్ విల్లాస్, హెచ్‌ఎంటీ హిల్స్, జెన్‌టీయూ పోలీస్‌స్టేషన్, జలవాయువిహార్, అడ్డగుట్టలో విద్యుత్ ఉండదన్నారు.

● మధ్యాహ్నం 1నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎల్లమ్మబండ, మహంకాళినగర్, ఇందిరాహిల్స్, శంషిగూడ, చంద్రమ్మనగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.

## నేడు నాలా విస్తరణ పనులకు శంకుస్థాపన

**గచ్చిబౌలి, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** నల్లగండ్ల పెద్దచెరువు నుంచి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు నాలా విస్తరణ నిర్మాణ పనులకు రూ.28.45కోట్లతో ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే గాంధీ ఓ ప్రకటనలో తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ రూపురేఖలు మార్చేందుకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. శుక్రవారం ఉదయం 11గంటలకు నాలా విస్తర్ణ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## ప్రారంభమైన ఫాగింగ్

**చందానగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో ఫాగింగ్ నిలిచిపోయింది. దీంతో ప్రజలు దోమలబెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఈనెల 22న కంటిమీద కునుకు కరువే అనే శీర్షిన వెలువడిన కథనానికి చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి ఇండియ ఆయిల్ అండ్ పెట్రోల్ బంక్ యాజమనులతో మాట్లాడారు. దీంతో ఎంటమాలజీ విభాగానికి పెట్రోల్, డీజిల్ సరఫరాకు అంగికరిండంతో ఫాగింగ్ ప్రారంభమైంది. దీంతో పలువురు 'ఆంధ్రజ్యోతి'కి ధన్యవాదలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

## సాయిబాబా ఆలయాల్లో పూజలు

**చందానగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలోని పలు సాయిబాబా ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ శిరిడీ సాయిబాబా, హుడాకాలనీ సాయిబాబా ఆలయంలో పంచామృతాభిషేకాలు, అర్చనలతో విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం జరిగింది. కార్యక్రమాల్లో అలయాల కమిటీ సభ్యులు, భక్తులు, అర్చక బృందం పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**చందానగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** చందానగర్ సర్కిల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. ఆధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. చివరి దరఖాస్తుదాడి వరకు సర్వే నిర్వహించాలని ఉపకమిషనర్ మోహన్ రెడ్డి సర్వే సిబ్బందికి ఆదేశించడంతో గురువారం సర్వే చేశారు. సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్ డివిజన్ల నుంచి ఆధిక సంఖ్యలో దరఖాస్తులు రావడంతో 18టీంలు సర్వే చేపట్టారు. ఇప్పటికీ సుమారుగా 90 శాతం పూర్తి అయినట్టు అధికారులు పెర్కొంటున్నారు. త్వరలో పూర్తి చేస్తామని ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు.

## కొండాపూర్ జిల్లా ఆస్పత్రి రోడ్డు కబ్జా

- చిరు వ్యాపారాలతో 30 అడుగుల రోడ్డు 20 అడుగులకు కుచించుకు పోయిన వైనం

**గచ్చిబౌలి, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** కొండాపూర్ జిల్లా ఆస్పత్రి రోడ్డు కబ్జా అవుతున్నా జీహెచ్‌ఎంసీ అధికారులు తమకు ఏమీ పట్టన్నట్టు వ్యవహరిస్తున్నారని ఆస్పత్రి పరిసర ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రదాన రహదారి నుంచి ఆస్పత్రికి 30 అడుగుల రోడ్డు కాస్తా 20అడుగులకు కుచ్చించుకుపోయింది. ఆస్పత్రికి వెళ్లే దారి ఇరువైపులా దుకాణాలు, టీ డబ్బాలు వెలుస్తున్నాయి. చిరు వ్యాపారులు రోడ్డును ఆక్రమించి సామగ్రి ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో ఆస్పత్రికి వచ్చి పోయే రోగులకు ఇబ్బందిగా మారింది. వాహనాల రద్దీ కూడా ఎక్కువగానే ఉంటోంది. కనీసం అంబులెన్స్ రాకపోకలకు కూడా అంతరాయం ఏర్పడింది. జీహెచ్‌ఎంసీ అధికారులు వెంటనే స్పందించి ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారి నుంచి ఫుట్‌పాత్‌ను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేని పక్షంలో ఆందోళనకు పూనుకోవాల్సి వస్తోందని ఆస్పత్రి పరిసర ప్రాంత యువకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రీరాంనగర్ ఎ-కాలనీ ఆస్పత్రి రోడ్డును విస్తరించాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## 'ఆలయ ఈవోపై చర్యలు తీసుకోవాలి'

**గచ్చిబౌలి, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** కొండాపూర్ కొత్తగూడలోని వెంకటేశ్వరస్వామి ఆలయ ఈవో అరణకుమారి ఆగడాలు మితిమిరిపోతున్నాయని, చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భక్తులు ఆలయానికి ఇచ్చే విరాళాలు, కానుకలను ఆమె, కిందిస్థాయి ఉద్యోగులు కొంతమంది వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయించుకోవడం జరుగుతోందని భక్తులు ఆరోపించారు. గతంలో కూడా సెవెన్‌హిల్స్ దేవాలయంలో పనిచేస్తున్నప్పుడు ఇలాంటి ఆరోపణలు రావడంతో ఆమెను బదిలి చేయడం జరిగిందని, ఇక్కడ కూడా అదే విధంగా వ్యవహరిస్తోందని భక్తులు తెలిపారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈవో సొంత లాభం కోసం పనిచేస్తు దేవాలయం ఆదాయానికి గండికొట్టడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందని, అరుణకుమారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 'శ్మశానవాటిక సమస్య పరిష్కారానికి కృషి'

**హైదర్‌నగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** అల్లాపూర్ డివిజన్ సంబంధించిన ముస్లింలు స్థానికంగా ఉన్న శ్మశాన వాటిక సమస్యలపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి వివరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య



వేణుగోపాల్‌రెడ్డి (ఫైల్)

**పేట్‌బషీరాబాద్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** ఆర్థిక పరిస్థితులు బాగా లేక, చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురైన ఓ వ్యక్తి ఆఫీసు కార్యాలయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లి పురపాలకసంఘంలోని శ్రీ రెసిడెన్సీ ఫ్లాట్ నంబరు 502లో నివసిస్తున్న ముత్యాల వేణుగోపాల్‌రెడ్డి(39) బిల్డర్‌గా పని చేస్తున్నాడు. ఆర్థిక పరిస్థితులు బాగాలేక కొంతమంది వద్ద అప్పులు చేశాడు. ఆ అప్పులు తీర్చలేక మనోవేదనకు గురయ్యాడు. జీవితంపై విరక్తి చెంది ఈ నెల 29న సాయంత్రం గుండ్లపోచంపల్లిలోని ఏజీ కాలనీలోని ఆయన కార్యాలయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ నోట్‌లో తాను చేసిన అప్పులు తీర్చలేక చనిపోతున్నట్లు రాసి ఉంది. మృతుడి తండ్రి యేసిరెడ్డి ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



వ్యక్తి మృతదేహం

**బాలానగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి ఖేతాన్ ఫ్యాన్ కంపెనీ సమీపంలో గురువారం వ్యక్తి(35) మృతదేహాన్ని బాలానగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేక పోగా ఎడమ చేతివైపు ఉన్న చెవి నుంచి రక్త వస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడిని కొందరు గుర్తించి అతడు ఆటో డ్రైవర్ అని పోలీసులుకు చెప్పినట్టు తెలిసింది. బాలానగర్ ఏసీపీ నేతృత్వంలో సీఐ నర్సింహరాజు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

## పూర్ణా.. ఆల్ ది బెస్ట్!

- పర్వతారోహకురాలికి జేఎన్‌టీయూ ఉన్నతాధికారుల సత్కారం
- మరోమారు ఎవరెస్ట్‌ను అధిరోహించేందుకు వెళ్తున్న మాలావత్ పూర్ణ
- విద్యార్థుల అభినందనలు



పూర్ణను సత్కరిస్తున్న జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, పలువురు డైరెక్టర్లు

**హైదరాబాద్ సిటీ, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** అతిచిన్న వయస్సులో ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించిన మాలావత్ పూర్ణను జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు ఘనంగా సత్కరించారు. విద్యార్థి సంఘాల ఆహ్వానం మేరకు గురువారం యూనివర్సిటీకి వచ్చిన పూర్ణ.. యూనివర్సిటీ రిజిస్ట్రార్, రెక్టార్, ప్రిన్సిపాల్‌తో పాటు పలు విభాగాల డైరెక్టర్లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆపై పలువురు సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థులతో మాలావత్ పూర్ణ తన పర్వతారోహణ అనుభవాలను పంచుకున్నారు. మాలవత్ పూర్ణ మాట్లాడుతూ... పర్వతారోహణ, ట్రెక్కిం గ్, అడ్వెంచర్ చేయాలనుకునే ఔత్సాహిక విద్యార్థిని విద్యార్థులకు తానే స్వయంగా శిక్షణ ఇస్తానని తెలిపారు. ఫిబ్రవరి 8న మరోమారు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేందుకు సమాయత్తమవుతున్న మాలావత్ పూర్ణకు విద్యార్థి సంఘాల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. పూర్ణను సత్కరించిన వారిలో యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నర్సింహరెడ్డి, డైరెక్టర్లు వసుమతి, సుషమా, అరుణకుమారి, గిరిధర్, సమన్వయకర్తలు శోభారాణి, మాధవీకుమారి, సాహరా చత్రపతి, పలువురు విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఉన్నారు.



మంత్రులతో కలిసి గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



వివేకానందనగర్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు గోపాలరావు, నాయకులు



మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

# మహాత్మా గాంధీకి నివాళి

**మియాపూర్/ హైదర్‌నగర్, జనవరి 30(ఆంధ్రజ్యోతి):** మంత్రుల నివాస ప్రాంగణంలో మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

● భెల్‌కాలనీ: భెల్‌కాలనీలోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆదర్శ్‌రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

తెలంగాణ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ భెల్ శాఖ ఆధ్వర్యంలో టౌన్‌షిప్‌లోని గాంధీ విగ్రహానికి సంఘం అధ్యక్షుడు సురేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కొడాలి సురేష్, కార్యవర్గ సభ్యులు వెంకటేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

● **చందానగర్:** చందానగర్ మున్సిపల్ కార్యాలయంలో చందానగర్ సర్కిల్ ఏఎంసీలు విజయ్‌కుమార్, కృష్ణ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



చందానగర్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భెల్ ఎస్సీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు